Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా పల్లెల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై సరైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 251 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :251 | సోమవారం 8 సెప్టెంబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4



## ఏపీలో సంవిత్ పాఠశాల ప్రారంభించాలి

- కర్ణాటకలో మంత్రి లోకేశ్ పర్యటన..
- 1800 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ క్షేత్రంలోని శ్రీకాలభైరవస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- మఠం 72వ పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ మహాస్వామీజీ ఆశీర్వాదం పొందారు.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

కర్ణాటక రాష్ట్రం మండ్య జిల్లాలోని ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మిక కేంద్రం ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ సందర్శించారు. 1800 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ క్షేత్రంలోని శ్రీకాలభైరవస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మఠం ద్వారా చేపడుతున్న వివిధ సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. - మిగతా3లో

## జనసేన అధినేత పవన్ కల్యాణ్ సరికొత్త వ్యూహం

- పిఠాపురంపై ఫుల్ ఫోకస్..
- నియోజకవర్గంలో అసలేం జరుగుతోంది? పార్టీకి ఎవరు బలం? ఎవరు నష్టం? భవిష్యత్తులో ఎలా ముందుకెళ్లాలనే దానిపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం
- ఇంతకీ ఆయన అమలుచేసిన ఆ కొత్త వ్యూహమేంటి?
- కొత్త, పాత నేతలతో కమిటీల ఏర్పాటు
- గ్రామాన్ని బట్టి ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఈ కమిటీలో సభ్యులు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

నియోజకవర్గంలో అసలేం జరుగుతోంది? పార్టీకి ఎవరు బలం? ఎవరు నష్టం? భవిష్యత్తులో ఎలా ముందుకెళ్లాలనే దానిపై పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇంతకీ ఆయన అమలుచేసిన ఆ కొత్త వ్యూహమేంటి?.. లాంటి వివరాలను ఈ కథనంలో తెలుసుకోండి.. 2024 ఎన్నికల్లో వంద శాతం విజయం సాధించి.. దేశ చరిత్రలోనే జనసేన రికార్డ్ సృష్టించింది. ఆ పార్టీ అధినేత పవన్.. పిఠాపురం వేదికగా అసెంబ్లీకి వెళ్లి డిప్యూటీ సీఎం అయ్యారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీగా ఉన్న పవన్.. నియోజకవర్గంపై పూర్తి స్థాయి ఫోకస్ పెట్టలేని పరిస్థితి. కార్యకర్తలకు సమయం కేటాయించడానికి కూడా వీలు పడటం లేదు. వీటిని అధిగమించేందుకు సరికొత్త వ్యూహాన్ని అనుసరిస్తున్నారు పవన్. దీని కోసం గ్రామ కమిటీలు వేయాలని నిర్ణయించారు. నేతతో కార్యకర్త అనే పేరుతో కమిటీలు - మిగతా3లో



## పదేళ్లుగా ఈసీ 'ఓటు చోరులను' కాపాడుతూ వస్తోంది

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- ఓటర్లను తొలగించాలని చేసిన ప్రయత్నాలను తమ పార్టీ బయటపెట్టింది
- అప్పట్లో దీనివల్ల వేలమంది ఓటర్లు తమ ఓటు హక్కులు కోల్పోయారు.
- ఓట్ల చోరీకి పాల్పడుతున్న వారిని కాపాడటమే లక్ష్యంగా ఈసీ పదేళ్లుగా పని చేస్తోంది



## బిహార్‌లో అంతర్గత కలహాలపై భాజపా దృష్టి

- ఆ తర్వాతే సీట్ల సర్దుబాట్లు..!
- "పార్టీ సీనియర్ నాయకత్వంలో అభిప్రాయభేదాలు
- గతంలో ఉన్నా.. ఎన్నికల ముందు అవి సర్దుకునేవి.
- కార్యకర్తలు, మద్దతుదారులు.. ఓటర్లకు తాము అంతా కలిసి ఉన్నట్లు చూపించాలని హితవు





## 9న పంజాబ్‌కు ప్రధాని మోదీ.. వరద ప్రభావిత ప్రాంతాల సందర్శన

- వరద బాధిత రైతులతో ఆయన నేరుగా సమావేశమై వారి కష్టనష్టాలను తెలుసుకుంటారు
- వారికి సహాయం చేయడానికి సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటారు
- పలు రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో 500 మందికి పైగా జనం ప్రాణాలు కోల్పోయారు

## భూ సమీకరణతో రైతులకు లాభం



- అమరావతిపై దుష్ప్రచారం..
- జగన్ అండ్‌కోకు నారాయణ స్ట్రాంగ్ వార్నింగ్
- అమరావతి రాజధాని గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలే ఛీకొడతారు
- అమరావతి గురించి ఏసీ రూముల్లో కూర్చుని కొంతమంది ఇష్టానుసారం మాట్లాడుతున్నారు
- అమరావతిలో మిగిలిన కొద్ది భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు అథారిటీ ఆమోదించింది

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

అమరావతి మునిగిపోయిందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అతని అనుచరులు దుష్ప్రచారం చేస్తున్నారని ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలే ఛీకొడతారని హెచ్చరించారు. అమరావతి గురించి ఏసీ రూముల్లో కూర్చుని కొంతమంది ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అమరావతిలో మిగిలిన కొద్ది భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు అథారిటీ ఆమోదించిందని చెప్పుకొచ్చారు మంత్రి నారాయణ. ఆదివారం అమరావతిలో - మిగతా3లో



## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి

- 800 డ్రోన్‌లు, క్షిపణులతో ఎటాక్
- యుద్ధం మొదలు ఈ స్థాయిలో గగనతల దాడులు చేపట్టడం ఇదే మొదటిసారి
- అంతేగాక తొలిసారి ఓ ప్రభుత్వ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది
- ఉక్రెయిన్ ప్రతినిధి యూరీ ఇన్హాత్ ఈ దాడులను ధ్రువీకరించారు

## ఇదేనా పాలనంటే?

- చంద్రబాబు సర్కార్‌పై బొత్స ఫైర్
- పేద ప్రజల ఆరోగ్యం కోసం దివంగత మహానేత వైఎస్సార్ ఆరోగ్యశ్రీని తీసుకొచ్చారు
- మెడికల్ సీట్లు వద్దని కేంద్రానికి చంద్రబాబు లేఖ రాయడం దురదృష్టకరం
- ఆరోగ్యశ్రీ బకాయిలను వైఎస్సార్‌పీ ప్రభుత్వం చెల్లించింది
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆలోచనను చంద్రబాబు సర్కార్ విరమించుకోవాలి
- "దోపిడీ కోసం ప్రభుత్వ వైద్యాన్ని ప్రైవేటు వారికి కట్టబెట్టడం దుర్మార్గం.



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం**

కూటమి ప్రభుత్వ పాలనపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శనాస్త్రాలు సంధించారు. మెడికల్ కాలేజీలను చంద్రబాబు సర్కార్ ప్రైవేట్‌పరం చేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. వైఎస్ జగన్ హయాంలో కోవిడ్ సమయంలో కూడా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. మెడికల్ సీట్లు వద్దని కేంద్రానికి చంద్రబాబు లేఖ రాయడం దురదృష్టకరమంటూ బొత్స దుయ్యబట్టారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం దివంగత మహానేత వైఎస్సార్ ఆరోగ్యశ్రీని తీసుకొచ్చారని.. కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసిందంటూ బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలను వైఎస్సార్‌పీ ప్రభుత్వం చెల్లించిందని ఆయన గుర్తు చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆలోచనను చంద్రబాబు సర్కార్ విరమించుకోవాలన్నారు. - మిగతా3లో

## జపాన్ ప్రధాని ఇషిబా రాజీనామా

- పార్టీలో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం
- ముఖ్యంగా జులైలో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో పార్టీ పరాజయానికి బాధ్యత వహించాలంటూ సొంత పార్టీ నేతల నుంచి ఒత్తిడి
- పార్టీ నాయకత్వ మార్పు కోసం ముందస్తు ఎన్నికల నిర్వహించాలా? వద్దా? అనే అంశంపై చర్చించేందుకు లిబరల్ డెమోక్రటిక్ పార్టీ సెప్టెంబర్ 8న నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది.



చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143



## రేణిగుంటలో కరాటే వారియర్స్
# విద్యార్థుల బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్




**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్07 :**
నేషనల్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రేణిగుంటలో కరాటే వారియర్స్ విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో 20 మంది విద్యార్థులు అర్హత సాధించారు. సర్పంచ్ నాగేష్, ఆశ సేవాసమితి అదినేత లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డి.జూలియన్ రాజు, విద్య వికాస వేదిక కన్వీనర్ వెంకటరమణ, ఫిజియోథెరపీ డాక్టర్ గౌరేంద్ర బాబు చేతుల మీదుగా సర్టిఫికేట్లు మరియు బెల్టు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు కరాటే ద్వారా సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవడం, ఫిట్నెస్ పెంపొందించుకోవడం, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడం కోసం శ్రమించాలని సూచించారు. అకాడమీ స్థాపకులు అన్బు కరసి, కుమార్ షణ్ముగం విద్యార్థులను అభినందించారు.

# రేణిగుంటలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 07 :**
రేణిగుంట పట్టణంలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సీఐ జయచంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రౌడీ షీటర్లను పిలిపించి హెచ్చరికలు జారీ చేశారు. భవిష్యత్తులో చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సామాజికంగా మార్పు తీసుకురావడానికి మంచి జీవన విధానం పాటించాలని,ప్రజలకు ఇబ్బందులు కలిగించే పనులు చేయరాదని సలహా ఇచ్చారు.

## సిఎస్ఓ సూర్యరెడ్డిపై
# అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### ప్రజాసంఘాల డిమాండ్
### చర్యలు లేకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరిక



**ఏర్పేడు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 07:**
శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం వికృతమాల సమీపంలో ఉన్న టిటిఇ కంపెనీలో ఉన్నటువంటి సిఎస్ఓ సూర్యరెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిపిఐ పార్టీ నియోజక వర్గ కార్యదర్శి జనమాల గురవయ్య యానాధి సంఘం రాష్ట్ర కార్యదర్శి చందమా మల కోటయ్య డిమాండ్ చేశారు ప్రకాశంజిల్లా వాసి భాగ్య నాయక్‌ను కులదూషణ చేస్తూ దాడి చేసి,ప్రాణహాని బెదిరింపులు ఇచ్చినట్లు ఆరోపించారు. బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పటికీ, పోలీసులు ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడాన్ని ఖండించారు. వెంటనే కేసు నమోదు చేయకపోతే దళిత, యానాధి సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ స్పందించి సూర్య రెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. లేనిపక్షంలో రేపటినుండి దళిత, యానాది సంఘాల ఆధ్వర్యంలో అట్రాసిటీ కేసు నమోదు చేసే వరకు పోరాటాలు సాగిస్తామని పోలీస్ అధి కారులకు తెలియజేశారు. పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి, ప్రజాసంఘాల నాయకులు తమీన్, రాఘవులు, శేఖర్, చాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంట ఎన్టీఆర్ సర్కిల్ వద్ద వాహనాల తనిఖీ



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 07 :**
రేణిగుంట పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సీఐ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. పట్టణంలో శాంతి భద్రతలు కాపాడటమే లక్ష్యంగా వాహనదారులను ఆపి పత్రాలు పరిశీలించారు. లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు లేని వాహనాలపై కేసులు నమోదు చేసారు. పోలీసులు ప్రజలకు ట్రాఫిక్ నియమాలు పాటించాలని, పత్రాలు పూర్తిగా కలిగి ఉండాలని సూచించారు.

## సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా
# మల్లప్ప కొండపై ప్రత్యేకపూజ చేసిన టిడిపి నాయకులు



**గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 07:**
కుప్పంనియోజకవర్గం గుడిపల్లి మండలం మల్లప్ప కొండపై ప్రత్యేక సంపూర్ణ చంద్ర గ్రహణం పూజలో పాల్గొన్న సీఎం వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, ఆలయ కమిటీ మెంబర్లు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, తెలుగుదేశం నాయకులు జి.ఎం సుధాకర్, యశ్వంత్, కిరణ్, భక్తాదులు పాల్గొన్నారు.

# గొప్ప పాలనాధ్యక్షులు ఏపీ సీఎం చంద్రబాబు

### సుపరిపాలనకు...ప్రజా సేవకు మారుపేరు.,
### సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసి,తెలుగు జాతికే గర్వకారణంగా నిలిచిన తెలుగు బిడ్డ
### బంగారు ఏపీగా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు ధ్యేయం
### గొప్ప సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నతు వ్యక్తి
### సంక్షోభంలో అవకాశాలను వెతికే పాలనాధక్షులు
### పేదలలేని సమాజ స్థాపనే ఆయన సంకల్పం...
### ముఖ్యమంత్రి చంద్రబాబు సేవలను కొనియాడిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,07:**
సంక్షేమం,అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గొప్పపరిపాలనా అధ్యక్షులని చిత్తూరుపార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రక టనలో కొనియాడారు.సుపరిపాలనకు, ప్రజాసేవకు మారుపేరు చంద్రబాబు అని ప్రశంసించారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు,. తెలుగు జాతికే గర్వకారణంగా నిలిచిన తెలుగు బిడ్డఅని, అలాంటి గొప్ప వ్యక్తి నేతృత్వంలో పనిచేయడం తనకు ఆనందంగా ఉందన్నారు. తొలిసారి ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి, 30 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా... ఓ మైలురాయిగా నిలిచిన ఏపీ.సీఎం నారా చంద్రబాబు నాయుడు.. రాజకీయ ప్రస్థానాన్ని.. ఆయన స్ఫూర్తిని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆదివారం ఓ ప్రకటనలో కొనియాడారు. వయసు మీద పడుతున్నా. అలుపెరగని పోరాట యోధుడిలా ఆంధ్రప్రదేశ్ సర్వతో ముఖాభివృద్ధి కోసం..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబె ట్టాలనే దృఢ నిశ్చయంతో సంస్కరణలకు శ్రీకారం చుట్టి.., సంక్షోభం లోనూ అవకాశాలను వెతికి, పేదలలేని సమాజ స్థాపన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిత్య శ్రామికుడిలా పనిచేయడం ఆయన చిత్త శుద్ధికి నిదర్శనం అన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమవుతూ, వారి కష్టాలను ఓరిమితో వింటూ.., ప్రతి సమస్యకూ పరిష్కార మార్గాన్ని చూపుతూ.. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అండగా నిలుస్తున్నారని చిత్తూరు ఎంపీ తెలియజేసారు. తాము కూడా చంద్రబాబు నాయుడు అడుగు జాడల్లో నడుస్తూ.., అటు ఆంధ్రప్రదేశ్ ప్రగతికి.., ఇటు చిత్తూరు పార్లమెంటు పురోభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తు న్నామని ఆయన అన్నారు. తెలుగు జాతి కీర్తిని ఇనుమడింపజేసేలా చంద్రబాబు జీవిత ప్రస్థానం ఉండడం తెలుగుజాతి అంతటికీ గర్వకారణం అన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

## కొంగాటం పంచాయతీ చెరువులకు
# పరవళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మ



**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 07:**
అభినవ భగీరథుడు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టినటువంటి రాయలసీమకు కృష్ణమ్మ జలాలులో భాగంగా ఇటీవలే కుప్పం నియోజకవర్గానికి విడుదల చేయడమైనది. ఇందులో భాగంగా వీ.కోట మండలంలోని పలు చెరువులు కూడా కృష్ణమ్మ జలాలతో తమ దాహార్తి తీర్చు కొని తమ కడుపు(కృష్ణమ్మ జలాలతో) నింపుకుంటున్న తరణములో ప్రజలు రైతులు పార్టీలకు అతీతంగా ఆనందం వ్యక్తపరుస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం రోజు కొంగాటం పంచాయతీ లోని చెరువుల్లోనికి నీళ్లు రావడంతో అక్కడి ప్రజలు పూజలు చేసి కృష్ణమ్మ జనాలకు స్వాగతం పలికినారు.

# బ్యాంక్ ఆఫ్ ఇండియా 121వ వార్షికోత్సవ కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 07:**
శ్రీకాళహస్తి పట్టణంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంక్ ప్రారంభిం చిన 120 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీకాళహస్తి పట్నంలో 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఖాతాదారులతో కేక్ కట్ చేసి సంబరాలు జరిపిన శ్రీకాళహస్తి బ్రాంచ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ గత 120 సంవత్సరాలు ఖాతాదారులకు మా బ్యాంకు చాలా ఉపయోగపడిందని, అలాగే ఖాతాదారుల కలలు నెరవేరుస్తున్న మా బ్యాంకు సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు చెప్పారు. ఈ విజయాన్ని కారణమైన ఖాతాదారులకు ప్రతేక ధన్యవాదాలు తెలిపారు. ముందుగా ఖాతాదారుల చేతుల మీదుగా కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ నరసింహా రెడ్డి, బ్యాంక్ సిబ్బంది లీనా, మౌనిక, ఉమా, శ్రీనివాసులు, మోహన్, విజయ్, నాగ, వినోద్, సతీష్, బిఎస్ఏ హేమ్ కుమార్ , ఖాతాదారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి రైతు సేవా కేంద్రాలలో యూరియా పంపిణి

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 07:**



మండల వ్యాప్తంగా ఈనెల 8 నుంచి యూరి యా పంపిణీ చేపడుతున్నట్లు మండల వ్యవసా య అధికారి మోహన్ కుమార్ తెలిపారు. మండలంలో గల 12 రైతు సేవా కేంద్రాలకు సంబంధించిన రైతులకు వ్యవసాయశాఖ పోలీస్ శాఖల ఆధ్వర్యంలో యూరియా ఇవ్వడం జరిగితుందన్నారు. చౌడేపల్లి మండలంలోని అన్ని రైతుసేవా కేంద్రాలకు 81 టన్నుల యూరియా వచ్చిందనీ రైతు సేవా కేంద్రాలకు యూరియా వచ్చిందో ఆ కేంద్రంకు సంబంధించిన రైతులకు మాత్రమే యూరియా ఇవ్వడం, జరుగుతుందన్నారు. కాబట్టి ఆ పంచాయతీలకు చెందిన రైతులు మాత్రమే కావాలన్నారు. యూరియా తీసుకోవడానికి వచ్చే రైతులు వారి పట్టా ధారు పాస్ పుస్తకము ఆధార్ కార్డ్ జిరాక్స్‌లు తీసుకుని రావలిసిందిగా కోరారు, ఇప్పుడు వచ్చిన స్టాక్ ఎంత మంది రైతులకు వస్తుందో అంతమందికి ఇవ్వడం జరుగుతుందన్నారు. వచ్చిన రైతులకు ఇప్పుడు వచ్చిన స్టాక్ సరిపోక పోతే మళ్ళీ తెప్పించి ఇవ్వడం జరుగుతుందన్నారు.

## వైకాపాను బలోపేతం చేయాలంటే
# మన సెల్ ఫోన్‌ని మనం వెపన్‌లా వాడాలి
## వజ్ర భాస్కర్ రెడ్డి





**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 07:**
పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం వైయస్ కాంగ్రెస్ పార్టీని గ్రామీణ ప్రాంతాల్లో మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుందామని వైకాపా సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు వజ్ర భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల స్థాయిలో గడ్డం వారి పల్లి రోడ్డు లోని బైసాని కళ్యాణమండపంలో వైసిపి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రతి గ్రామంలోనూ వైకాపాకు ప్రాతినిధ్యం వహించేలా నియమించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. యువకుల నుంచి రైతుల వరకు ప్రతి ఒక్కరిని కమిటీలో భాగస్వాములుగా చేసి వారి ద్వారా రాబోయే కాలంలో వైకాపా ఎలాంటి ఎన్నికలకు వెళ్లిన అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేలా చర్యలు తీసుకోవాల న్నారు. ముఖ్యంగా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు గల్లంతయ్యేలా చూడాలని కనీసం డిపాజిట్లు కూడా రాకుండా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు అన్ని విధాల పార్టీ విధివిధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, ఉపాధ్యక్షుడు దామోదర్ రాజు, మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు జంగాలపల్లి రమణ, రాష్ట్ర వైకాపా నాయకులు మిద్దింటి కిషోర్, కళ్యాణ్ భరత్, చౌడేపల్లి మండల ఇన్చార్జి చంగారెడ్డి, మండల ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్, సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు, కూరపర్తి అంజిబాబు, రుక్మిణమ్మ, వెంకటరెడ్డి, అనుప్రియ, భాస్కర, హరీష్ రాయల్, పవన్ రాయల్, సుబ్రమణ్యం రాజు,రవి చంద్రారెడ్డి, షంషీర్ భాష, శ్రీరాములు, రాంబాణం శ్రీనివాసులు,అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా
# ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్న శ్రీతేనెపల్లి చంద్రశేఖరయ్య




**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 07:**
ప్రొఫెసర్ శ్రీతేనెపల్లి చంద్రశేఖరయ్య సోషియాలజీ డిపార్ట్మెంట్ శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీకి రాష్ట్ర ఉత్తమ అధ్యాపకులుగా అవార్డు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ చేతుల మీదుగా అందుకుంటున్న సందర్భంగా వారికి హృదయపూర్వక అభినందనలు. శ్రీచంద్రశేఖర్ నా ప్రియమిత్రులు పెరుమాళ్ళ పల్లి గ్రామానికి చెందిన (వెదురు కుప్పం మండలం)రిటైర్డ్ టీచర్ కృష్ణయ్య (పంచి కృష్ణయ్య )కి అల్లుడు, భాస్కర్‌కి చెల్లి మొగుడు, నా ప్రియ శిష్యురాలు జ్యోతి భర్త కావడం నాకు చాలా గర్వకారణంగా ఉంది. వీరు ఇంకా ఇంకా అనేక అవార్డులు జాతీయ ఉత్తమ అధ్యాపకుడిగా అవార్డు కూడా భవిష్యత్తులో పొందాలని అభినందించారు.

# అక్రమ క్వారీల ఆగడాలు సాగనివ్వం !
## ఎన్ బి సుధాకర్ రెడ్డి హెచ్చరిక

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 07 :**



జిడి నెల్లూరు నియోజకవర్గంలో అక్రమ క్వారీల ఆటలు సాగనివ్వమని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్‌బి సుధాకర్‌రెడ్డి హెచ్చరించారు. నియోజకవర్గంలో కొందరు ఇసుక, గ్రావెల్, గ్రానైట్ అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. ఆదివారం వెదురుకుప్పం మండలం కొమరికుంట పంచాయతీ బందార్లపల్లి గ్రామస్తులపై క్వారీ యాజమాన్యం దౌర్జన్యం చేయడం అత్యంత కిరాతక చర్య అని అన్నారు. క్వారీ యాజమాన్యంపై కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ కూడా రైతులకు అండగా ఉన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలకు తావులేదని చెప్పారు. నియో జకవర్గంలో జరుగుతున్న అక్రమాలను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, హోమ్ మంత్రి అనిత దృష్టికి తీసుకుని వెళతానని చెప్పారు. కాగా రైతులు విజ్ఞప్తులను కాదని క్వారీ యజమానికి అనుమతి ఇచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతుల పట్టా భూముల్లో అక్రమంగా ప్రవేశించి దారి ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధం అన్నారు.

# ఇదేనా పాలనంటే?

-మొదటిపేజీ తరువాయి

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందని బొత్స అన్నారు. కూటమి పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టీడీపీ బెదిరింపులకు వైఎస్సార్‌సీపీ భయపడదు. కూటమి పాలనలో పంటల సాగు తగ్గిపోయింది. వైఎస్సార్‌సీపీ హయాంలో ఎప్పుడూ యూరియా సమస్య రాలేదు. కూటమి పాలనలో యూరియా కోసం రైతులు అవస్థలుపడుతున్నారు" అని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.

"దోపిడీ కోసం ప్రభుత్వ వైద్యాన్ని ప్రైవేటు వారికి కట్టబెట్టడం దుర్మార్గం. చంద్రబాబు ఎప్పుడూ ప్రైవేట్ మనిషే.. గతంలో కూడా ఇలాంటి నిర్ణయాలు చేశారు. కట్టిన కాలేజీలను కూడా ప్రైవేట్‌కు ఇవ్వడం.. మెడికల్ సీట్లు తిరస్కరించిన ప్రభుత్వం ఇదే. పేద ప్రజల కోసం కార్పొరేట్ వైద్యం ఉండాలని ఆరోగ్యశ్రీ తీసుకొచ్చిన మహానుభావుడు వైఎస్సార్.. ఈ ప్రభుత్వం వచ్చాక ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు.

..చంద్రబాబు ప్రభుత్వంలో మాటలు తప్ప చేతలు లేవు. నిధులు విడుదల చేయకపోవడంతో నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో పేద వాడికి వైద్యం అందడం లేదు. రూ. 2 లక్షల కోట్లు అప్పు చేశారు. అందులో రూ. 6 వేల కోట్లు ప్రజా ఆరోగ్యానికి వెచ్చించలేరా?. యూరియా సమస్య కోసం మాట్లాడుతుంటే చంద్రబాబు బెదిరిస్తున్నారు. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. యూరియా సమస్య ఎందుకు వచ్చిందని సీఎం ఆలోచన చేయాలి. అది మానేసి తిరిగి అడిగిన వారిపై



చర్యలు తీసుంటారట. ఎవరి మీద చర్యలు తీసుకుంటావ్?

..మంత్రులు వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు. యూరియా కోసం లైన్‌లో నిలబడితే బఫె భోజనంతో పోల్చుతున్నారు. మీ మాటలు ప్రజలు గమనిస్తున్నారు. యూరియా సమస్యకు పరిష్కారం చూపించండి. 9న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆర్డీఓ కార్యాలయాల వద్ద నిరసన తెలిపి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించాం. ఇప్పటికే నెల రోజులుగా సమస్య చూస్తున్నాం. యూరియా వినియోగం, డిమాండ్, అందుబాటులో ఉన్న లెక్కలపై స్పష్టత ఇవ్వండి. రైతులకు భరోసా ఇవ్వండి. అది మానేసి ఎదురుదాడి చేయడం ఏంటి..?

..అడిగితే జైల్లో పెడతాం అంటున్నారు.. రేపనే రోజు ఉండదా..?. తప్పు చేసిన వారిని క్షమించాల్సిన పనిలేదు. రుషికొండ భవనాల్లో నిజంగా పెచ్చులు ఊడిపోతే కాంట్రాక్టర్ మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు. రుషికొండ కాంట్రాక్టర్‌కు డబ్బులు ఎవరు ఇచ్చారు?. సంపద సృష్టి అంటే మెడికల్ కాలేజీలు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడమా..?. ఏ కాలేజీ ఎవరికీ ఇవ్వాలని అనుకున్నారో పేర్లతో సహా త్వరలో చెప్తా. దేశంలోని బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా?. ఇక్కడే ఎందుకు వస్తుంది..?. ఏపీలో కూడా బీజేపీ భాగస్వామ్య ప్రభుత్వమే కదా ఇక్కడి ప్రజలు ఏం పాపం చేశారు. ఎందుకు యూరియా అందుబాటులో లేదు..

..స్టీల్ ప్లాంట్‌పై ప్రభుత్వం నిర్వాకం వలన పోరాటం తప్పడం లేదు. ప్లాంట్ రక్షణ కోసం గత్యంతరం లేక ప్రజా సంఘాలతో పోరాటం చేస్తున్నాం. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేదని ప్రధాని, లేదా ఉక్కు మంత్రితో చెప్పించండి. మీకు జై కొడతాం.. పార్లమెంట్‌లో అయినా చెప్పించండి. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ అందరి సమస్య. ఈనెల 12న రౌండ్ టేబుల్ సమావేశం పెట్టారు.. నేను వెళ్తున్నా.. టీడీపీ వాళ్ళు అక్కడికి వచ్చి ప్రైవేటీకరణ జరగదని చెప్పాలి. ప్రభుత్వ నియంత నిర్ణయాలపై శాసన మండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తా" అని బొత్స చెప్పారు.

**అశోక్ గజపతి వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ..**

రుషికొండ భవనాలపై అశోక్ గజపతి వ్యాఖ్యలకు బొత్స కౌంటర్ ఇస్తూ.. రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్ చేయాలని అన్నారంటే.. అశోక్ గజపతి రాజు మానసిక పరిస్థితి ఏమిటో అర్థమవుతుందన్నారు. అలాంటి వాళ్లను మెంటల్ హాస్పటల్ లో పెట్టాలన్న బొత్స.. ఆయనకు అహంకారం పుట్టుకతో వచ్చిందన్నారు.

## గ్రహణ గండాలకు అతీతం ఈ దివ్య క్షేత్రం..

# గ్రహణ సమయంలోనే ప్రత్యేక పూజలు..!

ఆ ఆలయం గ్రహణ గండాలకు అతీతం. దోష నివారణలో భక్తుల ఆదరణ పొందిన క్షేత్రం. గ్రహణ కాల సమయంలో గ్రహణ శాంతి అభిషేకాలు జరిగే ఆలయం. రాహు కేతు సర్ప దోష నివారణ క్షేత్రంగా విరాజుల్లుతున్న ఆలయం. గ్రహణ కాలంలో భక్తులకు స్వామి వారి దర్శనం అందుబాటులో ఉండటం ఇక్కడ ప్రత్యేకం. గ్రహణాల సమయంలో అన్ని ఆలయాలు మూసివేయడం సర్వసాధారణం. ఈ ఆలయం గ్రహణ గండాలకు అతీతం.. శ్రీకాళహస్తి క్షేత్రం.. తిరుపతి జిల్లాలోని ఈ ఆలయం ప్రపంచవ్యాప్త ప్రసిద్ధి చెందిన ఆలయంగా మారింది. గ్రహణకాల సమయంలో అన్ని ఆలయాలు మూత వేయడం సర్వసాధారణమే. అయితే గ్రహణ గండాలకు అతీత క్షేత్రంగా ఉన్న ఆలయంలో స్వయంభుగా వెలిసిన శ్రీకాళహస్తీశ్వరుడి మహాలింగం 9 గ్రహాలు 27 నక్షత్రాలతో అలంకార కవచం ఉండడం ప్రత్యేకం. రాహు-కేతు, సర్ప దోష నివారణ క్షేత్రంలో అమ్మవారి నడుముకు నాగాభరణం అలంకారంగా ఉండడంతో దోష నివారణ క్షేత్రంగా భక్తులను ఆకట్టుకుంటోంది. స్వయంభుగా వెలిసిన వాయు లింగేశ్వరుడి ఆలయం గ్రహణ కాలంలో మూతపడని ఆలయంగా ప్రసిద్ధి చెందింది. గ్రహణ కాల సమయంలో అన్ని ఆలయాలకు భిన్నంగా తెరిచి ఉండడం, ప్రత్యేకంగా గ్రహణ శాంతి పూజలు చేయడం ఇక్కడ అనవాయితీగా వస్తోంది. ఇక రాహు, కేతువుల ఆటలు ఈ క్షేత్రంలో సాగవన్న విషయాన్ని ఆలయ చరిత్ర చెబుతోంది. శిల్ప కళతో చారిత్రక ఆలయంగా కూడా ప్రసిద్ధి చెందిన శ్రీజ్ఞాన ప్రసూనాంబిక కాళహస్తీశ్వరుడు ఆలయంలో దాదాపు 5 దశాబ్దాల క్రితం రాహు, కేతు సర్పదోష నివారణ పూజలు ప్రారంభమయ్యాయి. ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందింది. ఇక్కడి ఆలయం ప్రాభవం.. పురాణ సహేతుకంగా ఎన్నో నామాలున్నా రాహు, కేతు సర్పదోష నివారణ క్షేత్రంగా ప్రసిద్ధి పొందుతోంది. గతంలో



రోజు వారి దీపాలు వెలిగించేందుకు కష్టాలున్న పరిస్థితుల్లో ఈ పూజలతో రాష్ట్ర దేవా దాయ శాఖ పరిధిలోని 11 ప్రముఖ ఆలయాల్లో ముందు వరుసలో స్థానం సంపాదించింది. అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా రూ.500, రూ. 750, రూ.1500, రూ.2500, రూ.5 వేల టికెట్లతో పూజలు అందుబాటులోకి తెచ్చిన దేవస్థానం ప్రస్తుతం ఏటా రూ. 200 కోట్ల మేర ఆదాయం వస్తుందంటే అందులో ప్రధాన భూమిక రాహు, కేతు పూజలదే. పూజా మండపంలో రాహు, కేతు సర్ప రూపాలు, మహాలింగం ముందు తొమ్మిది గ్రహాలు, 27 నక్షత్రాలతో అలంకార కవచం ఏర్పాటు చేయడం, అమ్మవారి నడుముకు నాగాభరణం అలంకారంగా ఉండటంతో శ్రీకాళహస్తి క్షేత్రం సర్వదోష నివారణలకు ప్రముఖ క్షేత్రంగా పేరు సంపాదించింది. జాతక చక్రంలో ఈ రెండు గ్రహాల కారణంగా అనేక సమస్యలు తలెత్తుతుండగా గ్రహస్థితి మెరుగు పడేందుకు వీలుగా ఇక్కడ నిర్వహించే పూజలకు విశేష ఆదరణ పెరుగు తోంది. ఏటా దాదాపు పది లక్షలకు పైగా రాహు కేతు పూజలు జరుగుతుండటం మరో విశేషం. దోష నివారణ పూజలకు విదేశీ ఆదరణ కూడా లభిస్తుండగా అన్ని ఆలయాలు గ్రహణకాల సమయానికి ఆరు గంటల ముందే మూసి వస్తుండగా చంద్రగ్రహణం రోజున శ్రీకాళహస్తి ఆలయం మాత్రం యధావిధిగా భక్తులకు దర్శన సౌకర్యం కల్పిస్తోంది.

## పదోతేదీ వరకూ తాడిపత్రి రాకండి..

# ఆరోజు బాబుగారొస్తున్నారు

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి రావడానికి సుప్రీంకోర్టు అనుమతించి.. భద్రతా కల్పించాలని పోలీసులను ఆదేశించినా పోలీసులు మాత్రం ఇంకా తెలుగుదేశం ప్రభుత్వానికి అనుకూలంగానే మాట్లాడుతున్నారు.. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు.. స్థానిక ఎమ్మెల్యే జేసీ ప్రభాకరరెడ్డి ఎన్ని అడ్డంకులు కల్పించినా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన పంతం వీడక సుప్రీం కోర్టు వరకూ వెళ్లి పోరాడి తన హక్కులు సాధించుకున్నారు.. ఎలాగైనా సరే భీష్మించుకుని తాడిపత్రిలో అడుగుపెట్టారు.. అయితే ఇప్పుడు మళ్ళీ పోలీసులు కొత్త రాగం తీస్తున్నారు. వాస్తవానికి గతంలో తాను ప్రాతినిధ్యం వహించిన తాడిపత్రిలో అడుగిడేందుకు ఆయనకు దాదాపు 15 నెలల సమయం పట్టింది.. పెద్దారెడ్డి తాడిపత్రి ఎలా వస్తాడో. ఎలా తిరిగివెళ్లాడో చూస్తాను అంటూ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి చేసిన హెచ్చరికలు ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు రేపగా ఆయన్ను తాడిపత్రి రావద్దని పోలీసులు కూడా సూచించారు. దీనిమీద అయన హైకోర్టుకు వెళ్లారు.. అక్కడ ఆయనకు అనుకూలంగా తీర్పు వచ్చినట్లే వచ్చి మళ్ళీ అడ్డంకులు వచ్చాయి. దీంతో అయన సుప్రీం కోర్టుకు వెళ్లారు. అక్కడ ఆయనకు పూర్తి సానుకూలమైన తీర్పు వచ్చింది.

అయన సొంత నియోజకవర్గానికి వెళ్ళడానికి ఎవరు అడ్డంకి.. వెళ్లనీయండి.. కాకుంటే ఆయనకు భారీ భద్రతా కల్పిస్తూ పోలీసుల సమక్షంలో ఆ పర్యటన జరగాలి.. ఆ భద్రతకు అయ్యే ఖర్చు మొత్తం పెద్దారెడ్డి భరించాలి అని కోర్టు చెప్పింది.. దీంతో ఇక పోలీసులు.. ఏపీ ప్రభుత్వం కూడా అయన రాకను అడ్డుకోలేని పరిస్థితి వచ్చింది. దీంతో అయన



సెప్టెంబర్ ఆరున తాడిపత్రి వెళ్లారు.. దీనికి భారీ భద్రత కల్పించారు.. అయితే అంతలోనే మళ్ళీ పోలీసులు ఆయన్ను నియంత్రిస్తున్నారు.. మీరు పదోతేదీన ఇక్కడ ఉక్కడ ఉండకూడదు.. ముఖ్యమంత్రి చంద్రబాబు వస్తున్నారు కాబట్టి.. మేమంతా అయన భద్రతా చర్యల్లో ఉంటాం.. మీకు సరైన భద్రత కల్పించలేం.. మళ్ళీ జరగరానిది జరిగితే మీకు మాకు కూడా ఇబ్బంది.. ఎందుకొచ్చిన గొడవ.. ఆ తరువాత మీరు రావచ్చు.. ఇప్పుడైతే మీ సొంత ఊరు వెళ్లిపోండి.. తరువాత వద్దురుగాని అని చెబుతున్నారు.. చంద్రబాబు పర్యటన సమయంలో వైఎస్సార్‌సీపీ అభిమానులు.. పెద్దారెడ్డి అనుచరులు ఏమైనా హడావుడి చేస్తే ప్రభుత్వానికి చికాకు కదా జాగ్రత్తతో ఇలా చెబుతున్నారని తెలుస్తోంది.. చంద్రబాబు భద్రతకు మూణ్ణాలుగు జిల్లాల నుంచి పోలీసులను రప్పించే ప్రభుత్వం పెద్దారెడ్డికి మాత్రమే రక్షణ కల్పించలేకపోవడం చేతగాని రాజకీయం అని అయన అభిమానులు అంటున్నారు.

## భూ సమీకరణతో రైతులకు ఎక్కువ లాభం

-మొదటిపేజీ తరువాయి

మంత్రి నారాయణ పర్యటించారు. నేలపాడులో నిర్మాణంలో ఉన్న గెజిటెడ్ అధికారుల టైప్ -1,టైప్ 2 ఇళ్లను పరిశీలించారు. పనుల పురోగతిపై సీఆర్డీయే ఇంజినీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పన వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. భూ సమీకరణతో రైతులకు ఎక్కువ లాభమని ఉద్ఘాటించారు. అమరావతిలో గెజిటెడ్, గ్రూప్-డీ అధికారుల కోసం మొత్తం 14 టవర్స్‌లో 1440 ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు మంత్రి నారాయణ. టైప్ -1లో 384 ఇళ్లు, టైప్ - 2లో 336 ఇళ్లు, గ్రూప్ - డీ అధికారుల కోసం 720 ఇళ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. డిసెంబర్ 31వ తేదీలోగా అన్ని టవర్లను పూర్తి చేస్తామని ప్రకటించారు. రోడ్లు, డ్రెయిన్ల పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఫిబ్రవరి ఒకటో తేదీకి నిర్మాణాలను పూర్తి చేసి అధికారులకు అప్పగిస్తామని తెలిపారు. ఐఏఎస్ అధికారుల టవర్ల నిర్మాణం దాదాపు పూర్తయిందని వెల్లడించారు. మొత్తం 4400 ఇళ్లలో 3750 ఇళ్లను వచ్చే మార్చి నాటికి అధికారులకు, ఉద్యోగులకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ట్రంక్ రోడ్లను ఏడాదిలో, లే అవుట్ రోడ్లను రెండున్నరేళ్లలో, ఐకానిక్ టవర్లను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## ఏపీలో సంవిత్ పాఠశాల ప్రారంభించాలి

-మొదటిపేజీ తరువాయి

మఠం 72వ పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ మహాస్వామీజీ ఆశీర్వాదం పొందారు. మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, మెడికల్ కాలేజీ, ఆసుపత్రి, యూనివర్సిటీని మంత్రి లోకేశ్ సందర్శించారు. సంవిత్ పాఠశాలల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. పేద విద్యార్థులకు ఎలాంటి ఖర్చు లేకుండా 6వ తరగతి నుంచి ఇంటర్ వరకూ అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తున్నట్లు మఠం నిర్వాహకులు తెలిపారు. ఇంటర్ పూర్తయిన తరువాత ఏ రాష్ట్రంలో డిగ్రీ చదవాలనుకున్నా మఠం ఆర్థిక సహాయం అందిస్తుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పేద విద్యార్థులకు ఉపయోగపడేలా సంవిత్ పాఠశాల ప్రారంభించాలని నారా లోకేశ్ కోరగా.. పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ మహాస్వామీజీ అంగీకారం తెలిపారు.

## జనసేన అధినేత పవన్ కల్యాణ్ సరికొత్త వ్యూహం

-మొదటిపేజీ తరువాయి

వేయబోతున్నారు.

కొత్త, పాత నేతలతో కమిటీల ఏర్పాటు

కొత్త, పాత నేతలతో ఈ కమిటీలు ఏర్పాటు కాబోతున్నాయి. గ్రామాన్ని బట్టి ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఈ కమిటీలో ఉంటారు. ఈ కమిటీల ఎంపిక బాధ్యతను నలుగురికి పార్టీ అప్పగించింది. అందులో ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ ఒకరు. పిఠాపురం అభివృద్ధితో పాటు కూటమి బలోపేతం కోసమే ఈ కమిటీ అని..పేర్కొంటున్నారు నాయకులు.. అధికారులు.. నాయకుల తీరు తెలుసుకునేందుకు కమిటీలు వేస్తున్నట్లు జనసేన నాయకులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో నాయకులు, అధికారుల ప్రవర్తనను తెలుసుకునేందుకు కమిటీలు వేస్తున్నారు జనసేన అధినేత పవన్. ఈ కమిటీలను స్వయంగా పవనే మానిటరింగ్ చేస్తారు.

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిని కలిసిన వైవీ సుబ్బారెడ్డి



**ఢిల్లీ:** ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యరథి సీపీ రాధాకృష్ణన్‌ను వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి కలిశారు. ఈరోజు(ఆదివారం, సెప్టెంబర్ 7వ తేదీ) సీపీ రాధాకృష్ణన్‌తో వైబీ సుబ్బారెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఆహ్వానం మేరకు ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌ను కలిశారు సుబ్బారెడ్డి. తమ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు 11 మంది వైఎస్సార్‌సీపీ ఎంపీలు అనుకూలంగా ఓటేస్తున్నట్లు రాధాకృష్ణన్‌కు సుబ్బారెడ్డి వెల్లడించారు. తనకు మద్దతు ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు రాధాకృష్ణన్. రాజ్యాంగ పదవులను ఏకగ్రీవం చేయాలన్నది వైయస్ జగన్ అభిమతమని ఈ సందర్భంగా సుబ్బారెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీకి సంఖ్యా బలం లేకున్నా పోటీ చేస్తున్నారని సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఇదిలా ఉంచితే, ఉపరాష్ట్రపతి ఎన్నికలో భాగంగా రేపు(సోమవారం, సెప్టెంబర్ 8వ తేదీ) ఒంటి గంటకు సుబ్బారెడ్డి నివాసంలో వైఎస్సార్‌సీపీ ఎంపీలకు మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు.

## పవిత్ర పుణ్యక్షేత్రం సమీపంలో తబ్లిక్ ఇస్తేమా కార్యక్రమం.. హిందూ సంఘాల తీవ్ర అభ్యంతరం..!



తిరుపతిలోని అగరాల దగ్గర సెప్టెంబర్ 13,14 తేదీల్లో తబ్లిక్ ఇస్తేమా కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు నిర్వాహకులు. అయితే ఈ కార్యక్రమంపై హిందూ సంఘాల నుండి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. తిరుపతి వంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇలాంటి కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వవద్దంటున్నాయి హిందూ సంఘాలు. ఈ కార్యక్రమానికి ఎలాంటి అనుమతులు లేకపోయినా ఏర్పాట్లు జరుగుతున్నాయంటూ సనాతన ధర్మ పరిరక్షణ సమితి, హిందూ చైతన్య ఐక్య వేదిక, గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ వంటి సంస్థలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాయి. హిందువులకు పవిత్రమైన తిరుపతిలో తబ్లిక్ ఇస్తేమా వంటి కార్యక్రమం సరికాదన్నారు.. ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద. త్వరలో బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఇలాంటి సభలకు అనుమతి ఇవ్వడాన్ని హిందూ సంఘాలంతా ఖండిస్తున్నాయని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. గల్ఫ్ దేశాల్లోనే నిషేధించిన ఇలాంటి సంస్థల కార్యక్రమాలకు ఏపీలో ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దృష్టి సారించి ఇలాంటి కార్యక్రమాలను అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. హిందూ సంఘాల అభ్యంతరంపై ఏపీ ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుందో చూడాలి.

## అన్నదాత పోరు గోడపత్రిక
## వైసీపీ కార్యాలయంలో ఆవిష్కరణ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 07:**
శ్రీకాళహస్తి ఆదివారం శ్రీకాళహస్తి వైఎస్ ఆర్సిపి పార్టీ కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు రైతులతో కలసి అన్నదాత పోరుకార్యక్రమం నిర్వహించనున్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల ఎరువుల కోతలపై 9వ తేదీన అన్నదాత పోరు కార్యక్రమం జరగనున్నది. ఈ నేపథ్యంలో బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదివారం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అన్నదాత పోరు కార్యక్రమం యొక్క పోస్టర్ను ఆవిష్కరించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి . ఈ సందర్భంగా బియ్యపు మధు సూధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా, ఎరువులను వెంటనే పంపిణీ చేయాలనీ ఎరువులు పక్కదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి ఉచిత పంటల భీమా పునరుద్ధించాలని తెలియచేసారు. ఈ కార్యక్ర మంలో చెవిరెడ్డి మధుసూధన్ రెడ్డి, ఉత్త రాజి శరవణ, ముత్తు, సిరాజ్, శ్రీవారి సురేష్, కంట ఉదయ్, ఫజల్, మధు రెడ్డి, పులి రామ చంద్ర, ఆర్కేడ్ శంకర్, చుక్కల కిరణ్, పెరుమాళ్ చౌదరి, బావాజీ, మున్నా రాయల్, నారాయణ, జయకృష్ణ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## కనిపించడం లేదు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 07:**
చిన్నపాయప్ప అలియాస్ (బన్నప్ప) వయసు 63సం' 'రాలు కాలగుర్ర మునస్వామి, అనే ఇతను గత 3 రోజులుగా కనిపించడం లేదు. చివరిగా ఇతను వైట్ కలర్ షర్ట్, నలుపు రంగులుంగీ, టవల్ దారించియున్నారు. అనిమిగనిపల్లి గ్రామం, వెండగంపల్లి పోస్ట్, కుప్పం మండలం, చిత్తూరు జిల్లా. ఇతని ఆచూకీ తెలిపినవారికీ 5000 /- రూపాయలు బహుమానం ఇవ్వబడును. క్రింది నంబర్లకు సంప్ర దించండి. 1.మురుగేష్ – 99009 88286, 9686993486 2.ఉదయ్ – 9741742337.

# జీఎస్టీ తగ్గింపుతో భారత కంపెనీల ఆదాయం 7 శాతం పెరుగుతుంది

ఈ ఆర్థిక సంవత్సరంలో భారత కంపెనీల ఆదాయం 6 నుంచి 7 శాతం పెరగబోతోందని క్రిసిల్ ఇంటెలిజెన్స్ తాజా రిపోర్ట్ చెబుతోంది. ఇందుకు కారణం గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ రేట్ల తగ్గింపు. దీంతోపాటు ఈ నివేదికలో కీలక విషయాలను ప్రస్తావించింది. అవేంటో ఇక్కడ చూద్దాం.
ప్రముఖ రేటింగ్ సంస్థ క్రిసిల్ ఇంటెలిజెన్స్ తాజాగా కీలక విషయాలను ప్రకటించింది. భారత్‌లో కార్పొరేట్ కంపెనీల ఆదాయం ఈ ఆర్థిక సంవత్సరం 6–7 శాతం పెరిగే అవకాశముందని తెలిపింది. దీనికి ప్రధాన కారణం వస్తు, సేవల పన్ను రేట్లు తగ్గించడమే. వస్తువుల ధరలు తగ్గితే వినియోగదారులు రిలీఫ్ పొందుతారు, దీంతో కంపెనీలు అమ్మకాలు పెంచుకుంటాయి, ఆ క్రమంలో దేశ ఆదాయం కూడా పెరుగుతుందని వెల్లడించింది.




### వినియోగదారులకు గుడ్ న్యూస్
జీఎస్టీ తగ్గింపు వల్ల కన్జ్యూమర్ డ్యూరబుల్స్ (ఇలాగే ఫ్రిజ్, టీవీ, ఏసీ వంటివి), ఆటోమొబైల్స్ రంగాల్లో ధరలు తగ్గే అవకాశం ఉందని క్రిసిల్ చెబుతోంది. దీని వల్ల వినియోగదారులు ఎక్కువగా కొనుగోలు చేస్తారు. ముఖ్యంగా పండుగలు, పెళ్లిళ్ల సీజన్ వస్తుండటంతో ఇది బాగా ఉపయోగపడుతుందని అంచనా.

### కంపెనీలకు లాభాలు
కంపెనీల ఆదాయం పెరుగుతుందన్నా, లాభాలు మాత్రం పెద్దగా పెరగక పోవచ్చని రిపోర్ట్ చెబుతోంది. కారణం, జీఎస్టీ యాంటీ ప్రాఫిటీరింగ్ నిబంధన. అంటే కంపెనీలు పన్ను తగ్గిన ప్రయోజనాన్ని వినియోగదారులకు మళ్లీ ఇచ్చేలా చూడాలి. అంటే ఆ లాభాన్ని వాళ్ల దగ్గరే పెట్టుకోవద్దని కేంద్రం సూచించింది.

### ఎయిర్ లైన్స్ రంగం
ఎయిర్ లైన్స్ విషయానికి వస్తే ఎకానమీ క్లాస్ టిక్కెట్లపై జీఎస్టీ రేటు గతం మాదిరిగానే 5 శాతం ఉంది. కానీ బిజినెస్ క్లాస్, ఫస్ట్ క్లాస్ టిక్కెట్లపై 12 శాతం నుంచి 18 శాతానికి పెంచారు. డొమెస్టిక్ ఎయిర్‌లైన్స్ ఆదాయంలో 92 శాతం ఎకానమీ క్లాస్ నుంచే వస్తుంది. కాబట్టి ఈ పెరుగుదల పెద్దగా ప్రభావం చూపదని రిపోర్ట్ చెప్పింది.

### ఆటోమొబైల్ రంగం
ఇంజిన్ సామర్థ్యం 350 సీసీకి లోపల ఉన్న ద్విచక్ర వాహనాలపై జీఎస్టీ తగ్గడంతో (ఇవి మార్కెట్‌లో దాదాపు 90 శాతం ఉంటాయి), వీటి ధరలు తగ్గి అమ్మకాలు పెరగొచ్చని అంచనా.

### వ్యవసాయ రంగం
వ్యవసాయ రంగానికి సంబంధించి జీఎస్టీ తగ్గితే వ్యాపారం మరింత సులభంగా కొనసాగుతుంది. ఇది కొన్ని సబ్‌సెక్టర్లు, గ్రామీణ మార్కెట్లలో డిమాండ్ పెరగడానికీ అవకాశం ఉంటుంది.

### నిర్మాణ రంగం
సిమెంట్, స్టీల్ వంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్స్‌పై జీఎస్టీ తగ్గింది. దీని వల్ల బిల్డింగ్ ఖర్చులు తగ్గుతాయి. ఫలితంగా, మధ్యతరగతి కుటుంబాలు తమ డ్రీమ్ హౌస్‌కి కొంచెం ఎక్కువ సౌకర్యాలు కలిపే అవకాశం ఉంది.

### హోటల్ రంగం
రూ. 7,500 లోపు హోటల్ గదులపై జీఎస్టీ రేటు 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గింది. ఇది హోటల్, ట్రావెల్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలకు ఊరటనిస్తుందని చెప్పవచ్చు. మొత్తానికి జీఎస్టీ మార్పులు అన్ని రంగాల మీద సానుకూల ప్రభావం చూపుతాయని క్రిసిల్ రిపోర్ట్ చెబుతోంది. వినియోగదారులకు రిలీఫ్, కంపెనీలకు అవకాశంగా మారనుంది.

# పసిడి పరుగో..పరుగు



**న్యూఢిల్లీ :** బంగారం భగ..భగ మండుతున్నది. ఇప్పటికే లక్ష రూపాయల పైకి చేరుకున్న పుత్తడి రోజుకొక గరిష్ఠ స్థాయిని తాకుతున్నది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ ఉండటంతోపాటు దేశీయంగా పండుగ సీజన్ కూడా తోడవడంతో పుత్తడి పరుగు పందెంలో విజేతగా నిలుస్తున్నది. ప్రస్తుతం రూ.1.08 లక్షల స్థాయిలో కదలాడుతున్న గోల్డ్ ధర త్వరలో రూ.1.10 లక్షలు అధిగమించే అవకాశాలున్నాయని బులియన్ వర్తకులు చెబుతున్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో 24 క్యారెట్ తులం ధర రూ.850 అధికమై రూ.1,08,620కి చేరుకోగా, 22 క్యారెట్ ధర రూ.800 పెరిగి రూ.99,600 పలికింది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ పదిగ్రాముల బంగారం ధర రూ.870 అధికమై రూ.1,08,490 పలికింది. అంతకుముందు ఇది రూ.1,07,620గా ఉన్నది. అలాగే 22 క్యారెట్ తులం ధర రూ.800 ఎగబాకి రూ.98,650 నుంచి రూ.99,450 పలికింది. మొత్తం మీద గడిచిన నెల రోజుల్లో గోల్డ్ ధర రూ.7,500 ఎగబాకినట్టు అయింది. వచ్చే రెండువారాల్లో అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటంతో పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్లను సురక్షితమైన అతి విలువైన లోహాల వైపు మళ్లించడంతో వీటి ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. బంగారంతోపాటు వెండి పరుగులు పెడుతున్నది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి మరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నది. ఇదే క్రమంలో శనివారం కిలో ధర మరో రూ.2 వేలు ఎగబాకి రూ.1,38,000కి చేరుకున్నది. రిటైల్ మార్కెట్‌తోపాటు ఎంసీఎక్స్ ఫ్యూచర్ మార్కెట్లోనూ పుత్తడి రాకెట్ వేగంతో దూసుకుపోతున్నది. ఈ నెల మొదటి నుంచి ఇప్పటివరకు ఎంసీఎక్స్ ఫ్యూచర్ మార్కెట్లో తులం ధర రూ.3 వేలు ఎగబాకి రూ.1,06,856కి చేరుకున్నది.

## అమందకు మరోసారి గుండెకోత..
# రెండోసారి ఛాంపియన్‌గా సబలెంకా



యూఎస్ ఓపెన్‌లో టాప్ సీడ్ అరీనా సంబలెంకా చరిత్ర సృష్టించింది. ఈ మెగా టోర్నీ చరిత్రలో వరుసగా రెండోసారి ట్రోఫీని అందుకున్న రెండో క్రీడాకారిణిగా రికార్డు నెలకొల్పింది. మహిళల సింగిల్స్ ఫైనల్లో అమెరికాకు చెందిన అమందా అనిసిమోవాను ఓడించింది సబెలంకా. దాదాపు గంట 34 నిమిషాలు జరిగిన పోరులో మట్టికరిపించింది. వరుస సెట్లలో జోరు చూపించిన ఆమె ప్రత్యర్థి గ్రాండ్‌స్లామ్ కలను కల్లలు చేసింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా యూఎస్ ఓపెన్‌లో అడుగుపెట్టిన సబలెంకా ఆద్యంతం అదరగొట్టింది. సెమీ ఫైనల్లో బలమైన జెస్సికా పెగులాను ఓడించి ఆత్మవిశ్వాసం కూడగట్టుకున్న ఈ బెలారస్ భామ టైటిల్ పోరులోనూ తన తడాఖా చూపించింది. రెండు సెట్లలోనూ అమందను నిలువరించి 6–3, 7–6(3)తో గెలుపొందింది సబలెంకా. దాంతో.. వరుసగా రెండో గ్రాండ్‌స్లామ్ ఫైనల్ చేరినా అమందకు నిరాశ తప్పలేదు. విన్నింగ్ పాయింట్ సాధించిన తర్వాత సబలెంకా కోర్టులోనే మోకాళ్లపై కూర్చుండిపోయింది. తద్వారా వెటరన్ సెరీనా విలియమ్స్ తర్వాత వరుసగా రెండో టైటిల్ సాధించిన రికార్డు సొంతం చేసుకుందీ విజేత. అమెరికా నల్ల కలువగా పేరొందిన సెరీనా 2013, 2014లో యూఎస్ ఓపెన్ ట్రోఫీని ముద్దాడింది. 'ఈ సీజన్‌లో నేను ఆడిన ఫైనల్స్‌లో ఇదే చాలా కష్టమైనది. ఈసారి టైటిల్ గెలుపొందడానికి చాలా విషయాలను అధిగమించాలని అనుకున్నా. కష్టపడితే విజయం తథ్యమనే విషయం నాకు బాగా తెలుసు. ఈ సీజన్‌లో గ్రాండ్‌స్లామ్ టైటిల్ అందుకోవడానికి నేను అర్హురాలిని. అందుకే.. మ్యాచ్ పాయింట్ సాధించగానే భావోద్వేగానికి లోనయ్యాను. ట్రోఫీని నిలబెట్టుకోవడంతో పాటు.. అద్భుతంగా ఆడడం ఎంతో సంతృప్తిని ఇచ్చింది. నా ఎమోషన్స్‌ను అదుపులో ఉంచుకోవాలంటే టైటిల్ నెగ్గాలని భావించాను. అనుకున్నట్టే ఛాంపియన్ అయ్యాను. ప్రస్తుతం నన్ను చూసుకొని నేను చాలా గర్వపడుతున్నా' అని వెల్లడించింది సబలెంకా. వింబుల్డన్ ఫైనల్లో ఇగా స్వియాటెక్ చేతిలో ఓడిన అమంద.. ఇప్పుడు సబలెంకా ధాటికి మరోసారి రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా
## బాధ్యత స్వీకరించిన కోలా ఆనంద్ ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 07:**
శ్రీకాళహస్తి పట్టణంలోని సరస్వతి ఆడిటోరియం నందు ఆదివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యత స్వీకరించిన కోలా ఆనంద్ ఘనసన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కోలా ఆనంద్ గెలిచిన ఓడిన, అధికారం ఉన్న లేకపోయినా పార్టీలకు సంబంధం లేకుండా ఎవరు సహాయం అడిగినా కాదనుకుంటా శాయ శక్తుల సహాయం చేస్తారని, ఒక్కసారి పరిచయము ఏర్పడితే ఎన్ని సంవత్సరాల తర్వాత అయినా అందరిని పేరు పెట్టి ఆప్యాయంగా పలకరిస్తూ అందరి మనసులలో స్థానం సంపాదించిన వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్, జిల్లా అధ్యక్షుల సామంచి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, కేంద్ర, రాష్ట్రపెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన గరికపాటి చంద్ర, బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషేధ రాజు, చిత్తూరు చిట్టి బాబు, తెలుగుదేశం నాయకులు ముని రాజా యాదవ్, కాసర రమేష్, వజ్రం కిషోర్, గుర్రప్ప శెట్టి, సుబ్బయ్య, విజయ్ కుమార్, జనసేన నాయకులు విజయ్, కొట్టేసాయి, బిజెపి జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, పదాధికారులు, సీనియర్ నాయకులు, యువమోర్చా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర సృష్టించిన జింబాబ్వే ప్లేయర్..
# కోహ్లి, స్కైను వెనక్కునెట్టి ప్రపంచ రికార్డు




అంతర్జాతీయ టీ20ల్లో జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా చరిత్ర సృష్టించాడు. ఐసీసీ ఫుల్ మెంబర్స్ దేశాల్లో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులు అందుకున్న ఆటగాడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఈ క్రమంలో టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లి, భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను వెనక్కు నెట్టాడు. నిన్న శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకోవడంతో ఈ ఘనత సాధించాడు. ఈ అవార్డుతో అంతర్జాతీయ టీ20ల్లో రజా ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డుల సంఖ్య 17కు చేరగా.. కోహ్లి, స్కై 16 వద్ద ఉన్నారు. ఓవరాల్‌గా (ఐసీసీ సభ్య దేశాలన్నీ) అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డుల రికార్డు మలేసియా ఆటగాడు విరన్‌దీప్ సింగ్ (22) పేరిట ఉంది. అంతర్జాతీయ టీ20ల్లో సికందర్ రజా హవా గత కొంతకాలంగా కొనసాగుతుంది. ఈ ఫార్మాట్‌లో అతను 39 ఏళ్ల లేటు వయసులోనూ ఇరగదీస్తున్నాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ సత్తా చాటుతూ, తన దేశం కాని దేశానికి వన్నె తెస్తున్నాడు. రజా పాకిస్తాన్‌లో పుట్టి, జింబాబ్వే తరపున అంతర్జాతీయ కెరీర్‌ను కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. 2013లో అంతర్జాతీయ టీ20 కెరీర్ మొదలుపెట్టిన రజా.. 12 ఏళ్ల కెరీర్‌లో ఎన్నో ఘనతలు సాధించి, టాప్ ఆల్‌రౌండర్లలో ఒకడిగా కొనసాగుతున్నాడు. వ్యక్తిగతంగా సత్తా చాటుతూనే, కెప్టెన్‌గా జింబాబ్వేకు చిరస్మరణీయ విజయాలు అందిస్తున్నాడు. తాజాగా అలాంటి ప్రదర్శనే మరోసారి చేసి, తమ కంటే చాలా రెట్లు పటిష్టమైన శ్రీలంకను చిత్తు చేయడంలో ముఖ్యపాత్ర పోషించాడు. స్వదేశంలో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా శ్రీలంకతో నిన్న (సెప్టెంబర్ 6) జరిగిన మ్యాచ్‌లో బౌలింగ్‌లో సత్తా చాటి తన జట్టుకు అదిరిపోయే విజయాన్నందించాడు. ఈ మ్యాచ్‌లో 4 ఓవర్లలో కేవలం? 11 పరుగులిచ్చి 3 వికెట్లు తీసిన రజా.. శ్రీలంకను 80 పరుగులకే కుప్పకూల్చడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో జింబాబ్వే శ్రీలంకను 5 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది.

## స్వయంభు శ్రీవరసిద్ధి
## వినాయక స్వామివారి దేవస్థానం కాణిపాకం

**కాణిపాకం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 07:**



శ్రీస్వయంభు శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజు 12వ రోజు రావణ బ్రహ్మ వాహన సేవ (రాత్రికి చంద్రగ్రహణం కారణముగా) శ్రీ స్వామి వారిని ఉదయం వైభవంగా వరసిద్ధి వినాయక స్వామి వారు రావణ బ్రహ్మ పై అధిష్టించి కాణిపాకం పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఏ ఎస్పి రాజశేఖర్ రాజు ఆలయ అధికారులు, రావణబ్రహ్మ వాహనం ఉభయదారులు తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143